# సెమిటరీ అవతల సిమెంటు మేడ

పరీక్ష రాశాను. తరువాత.

ఇంటర్వ్యూ అయిపోయింది. ఫలితాలు తెలిశాయి. ఉద్యోగం వచ్చింది. ఆనందంతో ఎగిరిగంతులు వేయాలనిపించింది. రోడ్లవెంట పరుగెత్తుదామనిపించింది. పరుగెడితే పిచ్చివాడు అని అనుకుంటారు. ఈ మహానగరంలో కార్లు బాణంలా దూసుకు పోతుంటాయి: ఏ కారుకిందన్నా పడితే ప్రమాదం. ప్రాణం పోకపోయినా ఏ కాలో చెయ్యో విరిగినా ఆ వచ్చిన కాస్త ఉద్యోగం ఊడ్చిపెట్టుకు పోతుంది. ఎవరికోనన్నా చెప్పి ఈ సంతోషాన్ని పంచుకుందామంటే తెలిసి ఉన్న వాళ్ళు ఒక్కరూ కనిపించడంలేదు. ఏం చేయను? ఆ కొత్త చోటు ఖరీదైన హోటలకెళ్ళి తనివిదీరా తిందామనుకున్నాను పోలెడు ఖర్చవుతుంది. మనస్కరించలేదు. పోనీ మంచి ఇంగ్లీషు సినిమాకు పోతే.... పోస్టర్లలో అర్ధనగ్నంగా ఉన్న బొమ్మలు చాలా కనిపించాయి. వళ్ళు పులకరించినట్లయింది. మాటినీకైతే రూపాయిపావలా పెడితే హాయిగా సినిమా చూడచ్చు. మరిఇక్కడో కనీసం దానికి రెట్టింపయినా అవుతుంది.

ఈ సినిమా చూడకపోతే ఏం మునిగింది? అనుకున్నాను. నగరంలో రోడ్లూ, వచ్చేపోయే కార్లూ, స్కూటర్లలో వెళ్ళే జంటల్నీ, షాపుల్లో అందంగా అమర్చిన బొమ్మల్నీ చూస్తుంటూ కనీసం రెండు మైళ్ళైనా నడిచి ఉంటాను. నడుస్తూనే ఉన్నాను. కాళ్ళు పీకుతున్నై. దోవలో పోయేవాళ్ళు అక్కడక్కడ కనిపిస్తున్నారు ఎవరినన్నా పలకరించి నెమ్మదిగా స్నేహం చేసుకుని ఈ వార్త చెప్తే కొంతబరువు తగ్గుతుంది మనసు తేలిగ్గా హాయిగా ఉంటుంది. ఎరగని వాళ్ళను పలకరిస్తే అది నాగరికత అనిపించుకోదు. అయినా ఈ మహాపట్టణంలో ఒకరి సంగతి ఒకరికి అక్కర్లేదు. ఎందుకో ఈ సంతోషాన్ని నాలో ఇముడ్చుకోలేకపోతున్నాను. సీతకు ఈ వార్త ఎంత త్వరగా తెలియచేస్తే అంత మంచిది. నా కన్నా ఎక్కువగా సంతోషిస్తుంది. ఇల్లంతా ఎగిరిగంతులు పెడుతుంది. ఎగిరి ఎగిరి అలసిపోయి రొప్పుతుంటే అది నాకు ఇక్కడకు వినిపిస్తుంది. వెళ్ళిరండి.

వెంచానా

మీకు తప్పకుండా ఉద్యోగం వస్తుంది అని ఎంతో ధైర్యంగా చెప్పింది. అలాగే సీత కోరిక నెరవేరింది. సీత 'టెలిగ్రాం ఇస్తే ఉద్యోగం వచ్చినట్టు. అదో పల్లెటూరు. రైల్వే స్టేషను లేదు. సౌకర్యాలు అంతగా లేవు. రోడ్డు సరిగా ఉండదు. ఒక బస్సు ముక్కుతూ మూలుగుతూ వస్తుంది రోజుకొకసారి. సీతకు నేనిచ్చిన టెలిగ్రాం వెంటనే తీసుకుని వెళ్ళి ఇవ్వాలని' ఆ పోస్టు బంట్రోతుకు బుద్ధిపుట్టాలి. సైకిల్ మీద ఆ పల్లెటూరు వెళ్ళాలి. అతను దోవలో అనేకచోట్ల బద్ధకించి ఆగచ్చు తాపీగా వెళ్ళచ్చు. బీడీకాల్చుకుంటూ ఏ చెట్టుకిందో చల్లగాలికి కూచుని కదిలే ఆకుల్నీ చూస్తూ పోతున్న మేఘాలను చూస్తూ ఎంత ఆలస్యం చేసినా అతన్ని అడిగే వాళ్ళుండరు. అయినా టెలిగ్రాములో చాలా విషయాలు వ్రాయాలనేను. సీత మాటమాటకూ అడిగేది ... బోలెడు ... మా అమ్మకు టెలిగ్రామ్ అంటే ఎనలేని భయం. ఆమెకు వణుకు వస్తుంది. ఆమె ఏమైనా అయిపోతుందని కవరుకొని పెద్ద ఉత్తరం వ్రాస్తూ అన్నీ సమస్యలా తీరిపోతాయి. ఒకటేమిటి రెండు ఒకే కవర్లో రెండు. ఒకటి అమ్మకు రెండోది సీతకు అమ్మకు రాసిన విషయాలు సీతకు నచ్చరయక్కర్లేదు. అమ్మ ఎలాగూ ఆ ఉత్తరం సీతకు చూపిస్తుంది. ఆ విషయాలు మినహాయించి సీతకు తనివిదీరా ఎన్నో సంగతులు, బయటకు ధారాళంగా చెప్పకూడనివి పైకి మాట్లాడుకోడానికి వీలులేని విషయాలెన్నో వ్రాయచ్చు అవన్నీ కవర్లో దాగి పడి ఉంటాయి. ఎవరికంటా కనపడకుండా పోస్టాఫీసుకు వెళ్ళాను చాలా పెద్దభవనం అన్నీ పెద్దపెద్ద భవనాలే ఇక్కడ. రాసుకోవడానికి అనువుగా బెంచీలు వేశారు చాలా ఉన్నాయి. ఓ మూల బెంచీలో కూర్చుని ఉత్తరం వ్రాశాను. వ్రాస్తున్నంతసేపు భయంగా నే ఉంది నా ఉత్తరంలోకి ఎవరైనా తొంగిచూస్తున్నారేమోనని గబగబా కొన్ని ముద్దులతో ఉత్తరం ముగించి కవరు గట్టిగా అతికించి పోస్టులో వేశాను—

• • •

చేరమన్న రోజునకు ఉద్యోగంలో చేరాను. కొత్త పెళ్ళికూతురులా ముసి ముసి నవ్వులతో అందరినీ చూసి చూడనట్టు చూస్తూ తల వంచకుండా నడుస్తూ ....ఆఫీసు ప్రపంచంలో ఒకణ్ణైనాను. సీత దగ్గరనుంచి ఎన్నాళ్ళకు ఉత్తరం రాదు. ఎదురుచూసి కళ్ళు కాయలు

కాపున్నాయి. కొంతమంది అనవసరంగా వ్రాశావని కోపం వచ్చిందేమో మొగుడు పెళ్ళాం మధ్య అవసరత ఏముంది? నా భయం కాని? అయినా అంత మూడు వాక్యాలేగా కొంచెం గమ్మత్తుగా వ్రాసింది. మా అమ్మకు ను పీగా వుందేమో....నాకు మనసు పరి పరి విధాలపోతున్నది. కొవ్వరధామంటే బాలా దూరంలో వుంది ఈ ఉత్తరంలో కోప్పడితే బావుండదు. బాధ వేస్తుంది. ఈ అక్షరాలు అసలే వంకరగా వుంటాయి కోపంగా రాసేముక్కముక్కగా వుంటాయి ఈ అరవాళ్ళకు బుద్ధిలేదు. కొంచెం దూరమైతే నిర్లక్ష్యం చేస్తారు. ఈ అవమానం భరించలేను ... దుఃఖం పొర్లుకొస్తుంది.... పదిహేనురోజులయింది.

హైదరాబాద్‌లో మా దూరపు బంధువు ఒక ముసలాయన ఇంట్లో వున్నాం. నన్ను ఆప్యాయంగా చూస్తున్నారు. ఒకరోజు....ఎక్కడన్నా ఇల్లు చూస్తున్నావా అన్నాడు....అది అడిగాడు.

ఒకరోజు ఆఫీసు నుండి రాగానే నీకేదో ఉత్తరం వచ్చిందోయ్ అన్నారు ఆయన. చేతిలోంచి ఉత్తరం తీసుకున్నాను. గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకొని హాయిగా పడుకుని — మెల్లిగా కవరు విప్పి... చీరె మడతల్లా వున్న కాగితాలు తీసి....చిన్నవిగా గుండ్రంగా వున్న అక్షరాలు మీటిమీటికి వసుంచె కన్నార్పకుండా చూస్తూ రెండు చేతుల్లోకి తీసుకున్నాను.

"ప్రియమైన సీతకు"

మీరు వ్రాసిన ఉత్తరం చాలా ఆలస్యంగా చేరింది. హైదరాబాదులాంటి మహా నగరంలో మీకు ఉద్యోగం దొరకటం చాల అదృష్టం నా నోము ఫలించింది. అమ్మవారి కృప అంతా కలిసి రెండువందలపది వస్తుందన్నారు. మన కంతకన్నా ఎక్కువక్కర్లేదు. మన పెళ్ళి అయిన కొద్ది రోజుల్లోనే ఉద్యోగం రావటం .... నాకు చాలా ఆనందంగా వుంది. మీరు నా మెళ్ళో మంగళసూత్రం కట్టినప్పుడు నాకు చక్కిలిగింతై ఏదోలోగా వుంది. మీ ముక్కులోంచి వచ్చే గాలి వేడిగా నన్ను పులుముకున్నది. మీ ఉత్తరం చూడగానే వాటిన్నీ జ్ఞాపకం వచ్చినయి. సిగ్గుపడ్డాను. ఇక్కడ విపరీతంగా వానలు మన కిటికీలోంచి వాన తుంపరలు పడుతుంటే ఎంతో వస్తాయ ఆహ్లాదంగా వుంది; అత్తయ్య వంట్లో కులాసాగానే వుంది ఆ పట్నవాసంలో నేనుండలేను బాబూ అంటున్నారు. త్వరగా మంచిల్లు తీసుకోండి నేను ఆషాఢం వెళ్ళగానే వస్తాను మరో ఇరవై రోజులు దగ్గరయ్యాయి జాగ్రత్త కిటికీల దగ్గర మంచం పెట్టి చల్లగాలివచ్చే ఇల్లు తీసుకోండి అడెబోను మిగతా దమ్ముతో హాయిగా వుండవచ్చును. అత్తయ్య దగ్గర వంటలు నేర్చుకుంటున్నాను. అన్నీ నేర్చుకున్నాను మీరు మరికొంచెవా రె పోతున్నారు అత్తయ్య మీరు వ్రాసిన ఉత్తరం చూస్తే ఇంకేమన్నా వుందా ....ఈ వుత్తరం చేరినవెంటనే ఇంటి కోసం గట్టి ప్రయత్నం చెయ్యండి .... వాన వల్ల మన ఊరుదగ్గర ఉన్న కాలువ పొంగింది. బస్సులు సరిగా రావడం లేదు అందుకే మీ ఉత్తరం నిదానంగా చీమల్లే వచ్చింది. సినిమాలకు హోటళ్ళకు వెళ్ళి డబ్బు వృధా చేయకండి. మన రోడ్లో మల్లెపందిరి విపరీతంగా పూలు పూస్తున్నది. ఎందుకో ఏం రాయాలో తెలియటం లేదు మీ ఉత్తరానికి ఎదురు చూస్తుంటాను.

మీ సీత

• • •

రోజులు గడుస్తున్నాయి. ఆఫీసులో పాతబడ్డాను. ఇటీవలే పెళ్ళి అయిందని తెలిసి కొంతమంది నా మీద గౌరవం చూపిస్తున్నారు. ఒకరిద్దరు సన్నిహితులైనారు. వాళ్ళతో రెండురోజులు ఇళ్ళ కోసం తిరిగాను నా కనువైన ఇల్లు ఎక్కడా కన్పించలేదు. ఇల్లు వాకుపెంటనే దొరక్కపోయినా నాకు చాల సంతోషంగా వుంది. బోలెడన్ని రంగురంగుల పెద్ద మేడలు చూశాను. ప్రతి మేడ ముందు బోలెడంత ఖాళీ స్థలం. రకరకాల పూలమొక్కలు. అనువన్నతి చేలు. ఆ పూలమొక్కలను కావలించుకుని ఆ గడ్డిలో పొర్లితే బావుంటుందనిపించింది. చూడటానికి కనులపండువుగా వుంది మేడల్లో వుంటున్న మనుష్యులు సాధారణంగా కన్పించరు. ఎటు చూసినా చిత్రవిచిత్రమైన కర్టెన్లు. కొన్ని మేడల్లో సింహంలాంటి కాకుక్కలు. నాలుకలు బయటపెట్టి అటూ ఇటూ తిరుగుతున్నాయి. మీరనుకున్న అద్దెలో ఇల్లు దొరకడం కష్టం గురూ... అన్నాడు సన్నిహితులలో ఒకడు

"ఏకో ఉపాయం చెప్తాను" అన్నాడు మరోతను.

రాంకోఠీలో యాదయ్య అనే ఒకతను వున్నాడట అతను చాలామందికి ఇళ్ళు కుదిర్చి పెట్టి సహాయం చేస్తుంటాడు....అతన్ని కలుసుకోమని సలహా.

అతనిల్లెక్కడో తెలుసుకున్నాను అతనికి ఇల్లు లేదన్నారు. ఇల్లులేనివాడు నాకిల్లెల్లా చూపిస్తాడనుకున్నాను. కాదు కాదు అతనిదే వృత్తి. అతను ఎక్కడ వుంటున్నదీ చెప్పారు.


సెమిటరీ దగ్గర అన్నారు.

అదేమిటి? అన్నాను.

అదో రకమైన శ్మశానం. అన్నారు. నేను గతుక్కుమన్నాను. శ్మశానం అంటే నా కసలే భయం. మా నాయన్న పోయినప్పుడు ఆ ప్రదేశం ఆవాళ వరకు చూశాను. తరువాత పదిరోజులు నిద్ర పట్టలేదు. ఏవో కలలు, భయం వణుకు. కొన్నాళ్ళకు మరచిపోయినాను.

ఊరి మధ్యలో సెమిటరీ ఏమిటి? అన్నాను. ఒకటి కాదు. బోలెడున్నాయి. మేడలూ, ఇవి ఒకదానొకటి తొంగి చూస్తూ చాలాచోట్ల ఉన్నాయి అన్నారు.

పొద్దునపూటనైతే అతను దొరుకుతాడన్నారు. ఒకరోజు గుర్తులు తెలుసుకుని బయలుదేరాను వెతుక్కుంటూ మెల్లిగా ఆ ప్రాంతాలకు వెళ్ళాను. నాకో అందమైన మసీదు కన్పించింది ప్రార్థనా మందిరం. చిత్రంగా అందంగా వుంది. దానిముందు ఒక పెద్దచెట్టు. చెట్టుకిందపీట.


TRIGUN

అక్కడ కొంచెంసేపు నిల్చున్నాను. సమాధుల అందాన్ని చూస్తూ. తరువాత ఎడం వైపుగా రెండడుగులు వేశాను. స్నేహి తులు చెప్పిన సెమిటరీ కన్పించింది. విశాల మైన ఆవరణ. చుట్టూ కాంపౌండువాలు. లోపలం అక్కడక్కడా చెట్లు. చిన్న చిన్న మేడల్లాంటి అందమైన సమాధులు. నే నూహించుకున్నంత భయంకరంగా లేదు. విరివిచ్చే ఒక వేపచెట్టుకింద అరుగు వున్నది. దానికిదగ్గరే నీళ్ళ పంపు. దానిదగ్గరే ఓ ముసలివ్యక్తి మోహం కడుక్కుంటున్నాడు. నేను సెమిటరీకి కొంచెందూరంలో నిల్చుని అతనివైపే చూస్తున్నాను. మధ్యమధ్యలో సూర్యుని వైపు చూస్తున్నాడు నీరెండ. నాకెందుకో సెమిటరీలోపలకు వెళ్ళడానికి మనస్క రించలేదు. మా నాయనమ్మ జ్ఞాపకం వచ్చింది. ఇంతత్వరగా లోపలకు వెళ్ళడ మెందుకులే అనుకున్నాను దేనికోసమో వెదుకుతున్నట్టుగా అక్కడే తారట్లాడు తున్నాను. అతనిదృష్టిని ఆకర్షించాలని.

చివరకు నన్ను అతను చూశాడు. నేను సెమిటరీకిసమీపంలో చుట్టూ ఉన్న పెద్దపెద్ద మేడల్ని చూస్తున్నాను. నెమ్మదిగా నడుస్తూ వచ్చాడు. అతన్ని చూస్తుంటే ఎన్నా ళ్ళకిందో చచ్చిపోయి సమాధిలోంచి లేచి శేకలేస్తూ వస్తున్నట్టుగా ఉంది.

నాకుదగ్గరగా వచ్చాడు. నేనురెండడు గులు వెనక్కివేశాను. ఏంబాబూ ఇల్లు కావాలా? అన్నాడు. నేను అవునన్నట్లు తలఊపాను.

"ఎంతలో కావాలి? పెళ్ళయిందా?" అన్నాడు చెప్పాను.

అబ్బోఅంత అద్దెలో యాడదొరుకుద్ది అన్నాడు. నేనంతకన్నా ఇచ్చుకోలేన న్నాను నాకు సెమిటరీని చూస్తే భయం తగ్గింది. కానినాకేదో ఇల్లుచూపించి నా దగ్గర ఎంతడబ్బు గుంజుతాడేమోనని భయంవేసింది

నా ఉద్యోగవివరాలు జీతం–జీవితం చెప్పాను. అతను నన్ను అర్థంచేసుకు న్నట్టే కన్పించాడు. 'ఓరూపాయిపదేయ కూడదూ? అలాతిరిగొస్తాను' చాలా తేలిగ్గా అన్నాడు ఇచ్చాను

టీతాగి వస్తానుబాబూ అన్నాడు. ఇచ్చాను. మర్నాడు అదే వేళకు కలుసుకో మన్నాడు

ఆ రోజు రాత్రంతా యాదయ్య గురించే ఆలోచిస్తున్నాను యాదయ్య మంచివాడు గానే కనిపించాడు. తప్పక నాకు సహాయం చెయ్యగలడనే నమ్మకం వుంది. నిద్ర పట్టలేదు. ఏవో ఆలోచ నలు. ఇల్లు దొరుకుతుంది. సీతకు ఉత్త రం రాసాను. ఆమె బయలుదేరివస్తుంది రిసీవ్ చేసుకోడానికి స్టేషన్‌కు వెళ్తాను. నన్నుచూసి సీత సన్నగా నవ్వుతుంది ఇద్దరం కలసి ఆటోరిక్షాలో దగ్గర దగ్గ రగా కూర్చుని ఇంటికి వస్తాం. మళ్ళీ కల నాయనమ్మ. నిన్న చూసిన సెమి టరీ సమాధుల్లో ప్రశాంతంగా నిద్ర పోతున్న అభాగ్యులు. అక్కడ దెయ్యం లా కనిపిస్తున్న యాదయ్య మా నాయ నమ్మ. ఎక్కడికో పోయింది. ఈ సెమిట రీలో నా కెందుకు కన్పిస్తుంది అను కున్నాను.

కొంచెంసేపు కళ్ళుమూస్తూ కొంచెం సేపు తెరుస్తూ ఆ రాత్రి గడచింది. తెల్ల వారదు తప్పదు గనుక తెల్లవారింది.

యాదయ్యను వెతుక్కుంటూ అను కున్న టైముకు వెళ్ళాను.

యాదయ్య పంపు దగ్గర కూర్చుని ఉన్నాడు. నన్ను చూడగానే లేచి నిల్చు న్నాడు

చాలాచోట్ల తిరిగాను బాబూ అంత అద్దెలో నాకెక్కడా కన్పించలేదు.

ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో ఒకటి రెండుమైళ్ళ వైశాల్యంలో ఎక్కడ ఇల్లు ఖాళీగా ఉన్నా యాదయ్యదృష్టిలో పడ కుండా ఉండదన్నట్టుగా తెలిసింది. ఇల్లు దొరక్కపోయినా అతనితోమాట్లాడుతూ అతన్నిగురించిన వివరాలుచాలా తెలుసు కున్నాను. ఎంత ప్రశాంతజీవి అనిపిం చింది

పొద్దున్నే ఒక బన్ సింగిల్ చాతో ప్రారంభం అవుతుంది అతని ఆఫీసుపని. పన్నెండుగంటలకు భోజనం చేస్తాడు ఎక్కడచేస్తాడో ఏంచేస్తాడో తెలియదు. పన్నెండు మొదలు నాలుగింటి వరకూ సెమిటరీలో చెట్టునీడన అరుగుమీదపడు కుంటాడు. బోలెడంత విశ్రాంతి. చిన్న ఇళ్ళ దగ్గరనుండి పెద్దఇళ్ళు అంటే మూడారు నాలుగు వందల అద్దెవరకూ అన్ని వర్గాల వారికి ఇళ్ళు చూపిస్తాడు. రోజుకో రెండురోజులకో ఒకగిరాకీ తప్పకతగులుతుంది. ఇల్లుదొరి కినతరువాత అయిదోపదో మనిషినిబట్టి బక్షీస్ తీసుకుంటాడు. ప్రతిరోజు మసీదు శుభ్రంచేస్తాడు. సాద్పుకోసం అక్కడ కొంచెంసేపు కూర్చుంటాడు ఆ ప్రాంతా లలో నివసించే చాలామంది జీవితాలతో అతనికి పరిచయం ఉంది.

సెమిటరీలో ఏదన్నా ఉద్యోగమేమో అనుకున్నాను, అదేమీ కాదు. చాలాసంవ త్సరాలనుంచీ నా మకాం ఇక్కడే నన్నె వరూ ఏమీఅనరు. నాకెవరూలేరన్నాడు. ఒకప్పుడున్నవాళ్ళు ఇప్పుడు సెమిటరీలో ఉన్నారేమో మరి అతని గతం జ్ఞాప కం తెచ్చి అతన్ని బాధపెట్ట దల్చుకో లేదు సెమిటరీలో రాత్రిపూట భయం వేయదా అన్నాను. 'నాకేటి భయం బాబూ....ఎప్పటికైనా ఇలాంటి చోటుకు చేరుకోవల్సిందిగా. సెమిటరీ లోపల వున్నవాళ్ళు నన్నుఎప్పటికప్పుడు ఆహ్వా నిస్తూనే వుంటారు. మనం అనుకుంటే పోగలమా. బయటవాళ్ళు వాళ్ళంతట వాళ్ళు ఇక్కడకు రావేరారు.' అన్నాడు. నాకేదో తత్వ బోధచేస్తున్నట్టుగా ఉంది.

యాదయ్య నాకెందుకో ఆప్తుడైన ట్లుగా అనిపించింది.

ఎంత చిన్న ఇల్లైనా సరే తప్పక నీవే చూపిపెట్టాలి. మా సీత కొందర వస్తోంది..... అన్నాను.

అలాగే బాబూ మరో రెండురోజుల తర్వాత కన్పించండి. రిక్షాకు ఓరూపాయ పడేయకూడదూ? అన్నాడు. ఎంత తీవిగా

అన్నాడు ?

ఇల్లు దొరకాలేగాని రూపాయ ఏం భాగ్యం అనుకున్నాను.

* * *

ఈ రెండురోజులూ మబ్బుమీద ఉన్నట్టుగా వుంది. వల్లి యాదయ్య దర్శనం.

నన్ను చూడగానే చిరునవ్వు. పెద్ద చిరునవ్వు. ముడుతలు పడ్డ చర్మం ఆ నవ్వుకు సాగలేక సాగుతోంది.

ఆ వీధిలో మూల ఓ పావురాయి రంగుమేడ ఉంది చూశారూ? అన్నాడు.

'చూడకేం ఆ మేడముందుగా ఎన్నో సార్లు వెళ్ళాను' అన్నాను.

పోదాం రండి. చూపిస్తాను. అతని వెనకాలే నడుస్తున్నాను.

అది రెండంతస్తుల మేడ దూరం నుంచి చూస్తే చుట్టూ గాజు కిటికీలు కనబడుతూ ... నెమ్మదిగా లోపలకు వెళ్ళాను. ఆవరణలో ఎన్నో రంగు రంగుల పూలమొక్కలు. గాజు కిటికీలకు రంగురంగుల కర్టెన్లు. మేడ చాలా ఎత్తు ప్రదేశంలో ఉంది. ఆవరణలో పెద్ద లాన్... అక్కడనుంచి చూస్తే కిందభాగమే చాలా ఎత్తులో ఉంది. సుమారు ముప్పై అడుగులు ఆ పూల మొక్కలు, అవి చూసుకుంటూ మేడ వెనక వైపు వెళ్ళాను అతనితో.

అక్కడ కిందిభాగం అనుకున్న కింది భాగంక్రింద మరో కొన్ని గదులున్నాయి. నా ఆశ్చర్యం పెరిగింది. మేడముందునుంచి చూస్తే రెండంతస్తులే కన్పించినయి. వెనకవైపు మూడంతస్తులుగా ఉన్నాయి. ఒకగది నౌకర్లుండడానికి. దాని పక్కనే బాత్‌రూమ్. అటువైపు రెండుగా పెద్దపెద్ద గదులు. తలుపులుపూర్తిగా వేసివున్నాయి. ఇవిరెండూ కారుగరాజీలు. లోపల అంతా సిమెంటుచేసిందే. అయ్యగారికి రెండుకార్లుండేవి. ఒకటివారి అబ్బాయి గారికి మరోటి అయ్యగారికి. అబ్బాయి గారు ఈ మధ్యనే ఇంగ్లండు వెళ్ళారు. అవసరంలేదని కారు అమ్మేశారు. గరాజీ ఖాళీగానే ఉంది. చాలారోజులు ఎవ్వరికీ అద్దెకివ్వలేదు ఇచ్చేఉద్దేశ్యంలేదు. నేను ప్రతిమాలుకుని మిమ్మల్ని గురించిచెప్పి ఒప్పించాను. అన్నాడు.

గరాజీ తలుపులు తీసి చూపించాడు. లోపల పరిశుభ్రంగాఉంది కరెంటుకూడా ఉంది. గోడకి ఒకపక్క రెండుమూడు గూళ్ళున్నాయి. అక్కడకొంతసామాను పెట్టుకోవచ్చు. గరాజీమధ్యలో కర్టెన్ కట్టు కుంటే ఒకపక్క వంటకు వీలుగావుంది.

దక్షిణవైపుగ తోటను తొంగిచూస్తూ చిన్నకిటికీ కూడా ఉంది. నా కంటికన్నీ [illegible] పూలు [illegible] చూస్తూ [illegible]

మరి మీ అయ్యగారితో మాట్లాడక్లేదా? అన్నాను. అంతానేను మాట్లాడేశాను మీకు ఇష్టమైతే మంచిరోజు చూసుకుని చేరొచ్చు

నాకెందుకో ఆ మేడంతా నాదేనేమో అనిపించింది. మేడపైన ఉన్నవారికీ నాకూ ఏ భేదం కన్పించలేదు. ఈ తోట ఈ పూలచెట్లు పూలు ఈ అనుభవం తవాసి ఇవన్నీనావే. సాయంత్రపూటపూట వన్నిటికి నీళ్ళునేనే పోస్తాను నా సరదా తీరుతుంది ఊరికేచేస్తావంటే యజమాని మాత్రం వద్దంటాడా? తోటపనికి సాయం సీతకూడావస్తుంది. చూసేవాళ్ళకు నేను తోటమాలి పనిచేస్తుంటే బావుండదేమో చూసేవాళ్ళతో నాకు పనిలేదు. నేనేవాణ్ణి నేను నాకువేరే ఉద్యోగముంది ఖాళీ సమయంలో తోటచూసుకుంటాను యజమాని ముట్టుకోవద్దని కోప్పడ్డాడేమో ఆ [illegible] నేను వచ్చేప్పగలను. యాదయ్యకు అయిదురూపాయలిచ్చాను. ఇంట్లోచేరేరోజు కన్పించమన్నాడు.

సీతకుఉత్తరం వ్రాశాను. పావురాయి రంగుమేడ. [illegible] ఆవతల సిమెంటు మేడ. మేడలోతోట పూలు, రకరకాల పూలు. మేడలోభాగం అద్దెకు దొరికింది. గాలివెలుతురూ ప్రహ్లాదం .... వెంటనే రమ్మంటూ వ్రాశాను సీతఎప్పుడో వచ్చి వాల్తుంది. ★


స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో

# శ్రీ లక్ష్మి మెడికల్సు

పూర్యారావు పేట — విజయవాడ-2

మా వద్ద అన్ని రకాల ఇంగ్లీషు మందులు

సరసమైన ధరలకు లభించును.

యస్. లక్ష్మణరావు

ప్రొప్రయిటర్.